కోటి ఆశలతో నూతనంగా స్వాగతం

- ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- రంగవల్లులతో మురిసిన వాకిళ్లు..
- పోటెత్తిన ఆలయాలు..
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు



మణుగూరు రూరల్: కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

భద్రాచలం: జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలందరికీ అన్ని శుభాలే జరగాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆకాంక్షించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్‌ను కట్ చేశారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, రాము, వేణు, రవీందర్, గౌతమ్ పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని ఆలయాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని సరోజిని వృద్ధాశ్రమానికి నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు దొడ్డ భద్రయ్య, వీరన్న, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: మండల వ్యాప్తంగా మహిళలు ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి యువత కేక్ కట్ చేసి టపాసులు కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి యడమకంటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాతా మధుకు న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

మణుగూరు రూరల్: మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు వన్నం కృష్ణమోహన్ గృహంలో న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రేగాను సన్మానించారు.

శుభాకాంక్షల వెల్లువ..

నియోజకవర్గంలోని మండలాలనాయకులు, అధికారులు ఎమ్మెల్యే రేగా కాంతారావును స్థానిక క్యాంప్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఎమ్మెల్యే రేగాను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీలు పోశం నర్సింహరావు, సులక్షణ, కామిరెడ్డి శ్రీలత, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎస్‌కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, నాయకులు ముక్కు నర్సారెడ్డి, కాంట్రాక్టర్ పీవీ చారి, విద్యుత్‌శాఖ ఏడీఈ జీవన్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ చర్చిల్లో శనివారం అర్ధ రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని పెద వాగు ప్రాజెక్ట్ వద్దగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల, సున్నంబట్టి, అనంతారం, కావడిగుండ్ల, భీమునిగూడెం వద్దగల ఆశ్రమ పాఠశాలలు, స్థానిక మైనార్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో కేక్ కట్ చేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఒకరినొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

పేదలకు చీరలు పంపిణీ..

కొత్త ఏడాది సందర్భంగా నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు అందించారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలోగల చర్చిలో మాజీ ఎంపీపీ బరగడ కృష్ణారావు, మాజీ సర్పంచ్ బరగడ కాంతమ్మ చేతుల మీదుగా 35 మంది పేద మహిళలకు చీరలతోపాటు, దుప్పట్లు పంపిణీ చేశారు.

చర్ల: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని దేవాలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిగాయి. మండలంలోని కుదునూరులో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాదరావు స్థానిక పాస్టర్ రెవరెండ్ బి.జోషిబాబుతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా గ్రామంలో చర్చి నిర్మాణానికి రూ.10,116లు ఆర్థిక సాయం అందించారు.



భద్రాచలం: ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కేక్ తినిపిస్తున్న నాయకులు



అన్నపురెడ్డిపల్లి: శివాలయంలో భక్తుల పూజలు



బూర్గంపాడు: ఎమ్మెల్సీ తాతా మధుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



భద్రాచలంటౌన్: నిత్యావసర సరుకుల పంపిణీ..



అశ్వారావుపేటరూరల్: మహిళా డిగ్రీ కళాశాలలో..



చర్ల: కేక్ కట్ చేస్తున్న దుర్గాప్రసాదరావు



దుప్పట్లు అందజేస్తున్న విప్ రేగా

క్లుప్తంగా

నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ రమణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 8 గంటల వరకు కలియుగ దైవం శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారు ఆలయ ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, గరుడ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ మేనేజర్ కోరారు.

విధుల్లో చేరిన వైద్యాధికారి

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం వైద్యాధికారిగా రాందాస్ విధుల్లో చేరారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో కొద్ది నెలలుగా ఖాళీగా ఉన్న వైద్యాధికారి పోస్టుకు రాందాస్‌ను నియమించగా, ఆయన ఈ మేరకు విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్‌ఈఓ రాజు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యనారాయణ ఉన్నారు.

వృద్ధులకు వితరణ



అశ్వారావుపేటరూరల్: అనాథ వృద్ధులకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వితరణ అందించారు. స్థానిక అమ్మ సేవా సదనంలోగల అనాథ వృద్ధులకు రూ.5వేల విలువగల నిత్యవసర సరుకులను గాజులు వీర మహేంద్ర ఉచితంగా అందించారు. సంఘం ద్వారా వృద్ధులందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు కూరపాటి అనసూయ, సంఘం బాధ్యులు యూఎస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, నాగబాబు, చిన్నంశెట్టి సురేష్, కే శ్రీను, టీ అప్పారావు, కట్టా సుబ్బారావు, దుర్గాశ్రీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాలకు తరలిన అభిమానులు

దమ్మపేట: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వేర్వేరుగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలకు మండలం నుంచి భారీగా కార్యకర్తలు, అభిమానులు, తరలివెళ్లారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు వందలాది కార్లలో ఖమ్మంకు తరలివెళ్లారు. పొంగులేటి అభిమానులు మండలపల్లి క్రాస్ రోడ్డు వద్ద వందలాది కార్లతో కలిసి సత్తుపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు.

ముక్కోటి ఉత్సవాలు ప్రారంభం



అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోగల శ్రీ కోదండ రామ, రమా రహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం నుంచి మహా ముక్కోటి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో ముక్కోటి ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యంలో తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా 'దూదిమెట్ల' జన్మదిన వేడుకలు

భద్రాచలంఅర్బన్: తెలంగాణ రాష్ట్ర ఫిష్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలను ఎటపాకలోని గ్రేస్ వృద్ధాశ్రమంలో ఆదివారం భద్రాచలం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం, దుమ్ముగూడెం యాదవ సంఘాల నాయకులు జెట్టి రామకృష్ణ, బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగిలి సంపత్, కుమ్మరికుంట్ల సాంబశివ రావు, చందు, రాజు, నవీన్, మహేష్, అజయ్, సతీష్, బొల్లి వెంకటపతి, మనోజ్, ప్రవీణ్, నక్క సత్తి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

8న గిరిజన సంఘాల సమావేశం

భద్రాచలంటౌన్: భద్రాచలం మూడు పంచాయితీల జీఓ నెం.45 కొనసాగించాలని కోరుతూ ఈ నెల 8న ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాల అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు జీపీస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు సోందె వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాముడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు రూరల్: స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సరం-2023 క్యాలెండర్‌ను పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ఏటీఏ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఘనంగా సత్కరించారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ డైరీ ..

నూతన సంవత్సరం-2023 పురస్కరించుకుని మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలను ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేగాను అసోసియేషన్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవి రెడ్డి, కార్యదర్శి సరెడ్డి రాఘవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, అసోసియేషన్ సభ్యులు, లారీ ఓనర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

భద్రాచలంఅర్బన్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) నూతన సంవత్సరం-2023 జిల్లా వాల్, టె బుల్ క్యాలెండర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు మునిగడప రామాచారిలు మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు టి.సత్తిబాబు, మండలాల బాధ్యులు ఏ. భాస్కర్, కె.ముత్తమ్మ, బి.ప్రకాశరావు, జి.రాజ్యలక్ష్మీ, బి.సరస్వతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్



బ్రిడ్జి రోడ్డులో ట్రాఫిక్ జామ్..

భద్రాచలంటౌన్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తెప్పోత్సవం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రెండేళ్లుగా కరోనా కారణంగా తెప్పోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించే అవకాశం లేకపోయింది. ఈసారి ప్రత్యక్షంగా తిలకించే అవకాశం రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వాహనాల్లో రావడం జరిగింది. పోలీసుల ఆంక్షలతో ఆలయానికి వెళ్లే ప్రధాన రాహదారులను మూసేశారు. దీంతో ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ జామైంది. ఈ క్రమంలో సుదూర ప్రాంతాల నుంచి తెప్పోత్సవ కార్యక్రమం ప్రత్యక్షంగా తిలకించేందుకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బాధిత కుటుంబానికి చేయూత..



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

అశ్వాపురం: అగ్ని ప్రమాదంలో రూ.3,50,000 నగదుతో పాటు సర్వం కోల్పోయిన మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన గుంజాల కృష్ణయ్య కుటుంబానికి ఆదివారం పలువురు ఆర్థిక సాయం చేసి చేయూత అందించారు. మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ రూ.3 వేలు, మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రూ.5 వేలు, ఇంటిలిజెన్స్ ఏఎస్సై కాసరబాద శ్రీనివాస్ రూ.5 వేలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ రూ.2,500 సీనియర్ నాయకుడు జాలె రామకృష్ణారెడ్డి రూ.2 వేలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, నియోజకవర్గ నాయకులు బట్టా విజయగాంధి, కాటబొయిన నాగేశ్వరరావు, స్థానిక నాయకులు 50 కేజీల బియ్యం, రూ.10 వేల నగదు అందజేశారు. దాతలు తమకు సాయం కృష్ణయ్య కుటుంబం కోరుతోంది.

సేవా కార్యక్రమాలతో సార్థకత



ట్రస్ట్ లోగోను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

బూర్గంపాడు: సేవా కార్యక్రమాలతో మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని తహసీల్దార్ భగవాన్‌రెడ్డి అన్నారు. మోరంపల్లి బంజరకు చెందిన చేయూత ట్రస్ట్ లోగోను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో ప్రారంభించిన చేయూత ట్రస్ట్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో మండలంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. భవిష్యత్‌లో ట్రస్ట్ ప్రతినిధులు పేదలకు మరింత భరోసానివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసీల్దార్ సురేష్, గుండాల తహసీల్దార్ నాగదివ్య, ట్రస్ట్ అధ్యక్షుడె కై పు లక్ష్మీనారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, చిన్ననాగిరెడ్డి, ఉపాధ్యక్షులు కై పు నాగిరెడ్డి, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేష్, కురుకుంట్ల చిన్నపరెడ్డి, మూల వెంకట నాగిరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు, మేడం లక్ష్మీ రెడ్డి, గాదె నర్సిరెడ్డి, గంటా మస్తాన్‌బాబు, మూల లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత సింగరేణికి పాటుపడాలి



మాట్లాడుతున్న పీకేఓసీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.రాముడు

మణుగూరు రూరల్: ప్రమాద రహిత సింగరేణికి ప్రతీ ఉద్యోగి పాటుపడాలని సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకేఓసీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.రాముడు తెలిపారు. ఆదివారం ఓసీ2లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సింగరేణి సంస్థలో ఉత్పత్తి సాధన ఎంత ముఖ్యమో, రక్షణ పాటించడం అంతే ముఖ్యమన్నారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరిస్తూ..రక్షణతో ఉత్పత్తికి పాటుపడాలన్నారు. విధి నిర్వహణలో ఆపరేటర్లు, డ్రైవర్లు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే విధులకు ద్విచక్ర వాహనాలపై వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం డ్రిల్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేసి ఉద్యోగులకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి ప్రభాకర్‌రావు, సామా శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు లింగబాబు, అప్పారావు, మధుసూధన్, రాందాస్, సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మణుగూరు టౌన్ : సానికొమ్ము శ్రీమంత్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శ్రీమంత్‌రెడ్డి ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ డెవలప్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న స్వరూప, హృద్రోగ సమస్యతో బాధపడుతున్న ఆమె కుమార్తెల వైద్య చికిత్సల నిమిత్తం సొసైటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి ఆదివారం రూ.5 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు బివి.రమణకుమార్, బి.సుబ్బారెడ్డి, శంకర్, రవికుమార్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

నివాళి..

భద్రాచలంఅర్బన్: సీపీఎం నాయకురాలు గడ్డం మహాలక్ష్మి వర్ధంతి సభ పట్టణంలో ఆదివారం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రసంగించారు. అనంతరం కూనవరం రోడ్డులోని సరోజిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంబి.నర్సారెడ్డి, జీఎస్ శంకర్‌రావు, బి.శరత్ బాబు, బ్రహ్మాచారి, సీహెచ్ మాధవరావు, నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా పర్ణశాల రామయ్య తెప్పోత్సవం

- ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి



శ్రీసీతారామచంద్రస్వామి వారు



గోదావరి నదిలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురష్కరించుకుని ఆదివారం నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్‌చార్యులు, ప్రతాపురం భార్గవాచార్యులు, భరద్వాజచార్యులు, వెంకటాచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారి ఊరేగింపుగా గోదావరి నదీ తీరానికి తీసుకునివచ్చిన అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అందంగా అలంకరించిన హంసవాహనంపై శ్రీ సీతారామచంద్రస్వామి వారిని కూర్చోబెట్టి పవిత్ర గోదావరిలో విహరింపజేశారు. స్వామి వారు గోదావరి నదిలో విహరింపచేస్తున్నంతసేపు ఆ ప్రాంతం అంతా రామానామా స్మరణతో మారుమోగింది. నేడు ముక్కోటి ఏకాదశి పర్వదినం పురష్కరించుకుని భక్తులకు ఉత్తరద్వారంలో స్వామి వారి దర్శనం కలుగచేసేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ అధికారులు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రమౌళి, సీఐ దోమల రమేష్, ఎస్సై రవికుమార్, ఎంపీఓ ముత్యాలరావు, ఎంపీపీ రేసు లక్ష్మీ, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ, ఆలయ ఏఈఓ భవాని రామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇన్‌చార్జ్ చంటి, ఆర్‌ఐలు లక్ష్మయ్య, ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాద మలుపుపై పట్టింపేది ..?



మండలంలోని రాళ్లగూడెం (పర్ణశాల) శివారులో ప్రధాన రహదారిపై ఉన్న మలుపు ప్రమాదభరితంగా ఉంది. ఈ మలుపు యూ ఆకారంలో ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు ఒక్కదానికి మరొకటి కనిపించడం లేదు. ఈ రోడ్డు డబుల్ రోడ్ కావడంతో ద్విక్రవాహనాలు, ఆటోలు, కార్లు, బస్సులు, లారీలు వేగంగా ప్రయాణిస్తున్న సందర్భంలో యూ ఆకారంలో ఉన్న ఈ మలుపులో వేగం నియంత్రణ కాక ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీ కొంటూ ఈ ప్రాతంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ తీసుకోకపోవడంపై జనం విమర్శిస్తున్నారు. - చర్ల

ప్రశ్నించాల్సిన అధికారి : హరిలాల్, డీఈ, ఆర్‌అండ్‌బీ భద్రాచలం
సెల్ నంబర్ :9440818414